క్లుప్తంగా

సిద్ధరామేశ్వర ఆలయానికి రాకపోకల పునరుద్ధరణ



భిక్కనూరు : మండలంలోని సిద్ధరామేశ్వర ఆలయ రాకపోకలను జీపీ ఈఓ మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పునరుద్ధరించారు. భారీ వర్షాలకు మండల కేంద్రం నుంచి సిద్ధరామేశ్వర ఆలయానికి వెళ్లే బీటీరోడ్డు కొట్టుకుపోవడంతో పాటు వరదనీరు భారీగా ప్రవహించడంతో పలుచోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఎల్లమ్మ దేవాలయం వద్ద ఉన్న బ్రిడ్జి కింద వరదనీరు భారీగా చేరడంతో ఆదివారం సిద్ధరామేశ్వర ఆలయానికి దారి మూసుకుపోయింది.భక్తులు, పూజారులు గుర్జకుంట మీదుగా ఆలయానికి వెళ్లి వచ్చారు. ఈ విషయమై ఈవో మహేశ్‌గౌడ్ చర్యలు తీసుకుని ట్రాక్టర్లతో మొరం పోయించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



బాన్సువాడ : సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం బీర్కూర్‌లో బాధితులకు కాంగ్రెస్ నాయకులకు పంపిణీ చేశారు. మండలంలోని బీర్కూర్, అన్నారం, బరంగెడ్గి, దామరంచ గ్రామాలకు చెందిన బాధితులకు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు బోయిని శంకర్, దొంతు రాం కాశీరం, కాంత్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, రాములు తదితరులున్నారు.

రైతు కుటుంబాల సర్వే



భిక్కనూరు : రుణమాఫీ పథకం వర్తించని రైతులకు చెందిన కుటుంబ సర్వేను వ్యవసాయ అధికారులు సోమవారం నిర్వహించారు. ఏడీఏ అపర్ణ, ఏవో రాధారెడ్డి, ఏఈవో మౌనిక సర్వే నిర్వహించారు. పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు అందజేశారు.

యాంటీబయాటిక్స్ ఇవ్వొద్దు



మాచారెడ్డి : గ్రామాల్లో వైద్య సేవలందిస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీలు యాంటీబయాటిక్స్ ఇవ్వొద్దని మాచారెడ్డి వైద్యాధికారి ఆదర్శ్ సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ప్రాథమిక వైద్యంపై అవగాహన కల్పించారు. యాంటీ బయాటిక్స్ ఇవ్వొద్దన్నారు. అలాగే క్లినిక్ అని బోర్డులు ఏర్పాటు చేయకుండా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అని మాత్రమే ఏర్పాటు చేయాలన్నారు. సీహెచ్‌వో వెంకటేష్, ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దేవయ్య ఉన్నారు.

బీమా వారోత్సవాలు ప్రారంభం



కామారెడ్డి అర్బన్ : ఎల్‌ఐసీ 68వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సోమవారం ఎల్‌ఐసీ కామారెడ్డి శాఖలో నిర్వహించిన బీమా వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ఐడీబీఐ మేనేజర్ వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎల్‌ఐసీ బ్రాంచి మేనేజర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఎల్‌ఐసీ 68 ఏళ్లుగా బీమా అవసరాలు తీర్చ డంతో పాటు, దేశప్రగతికి తోడ్పాటు ఇస్తుందన్నారు. సీనియర్ సిబ్బంది వెంకటరాజంను సన్మానించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఏబీఎం హిమన్స్‌చౌహన్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సంపత్, మారుతి ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లిష్, ఫిజిక్స్, జువాలజీ, హిందీ పోస్టులకు పీజీలో 55శాతం మార్కులు ఉన్న వారు ఈనెల 5వ తేదీ సాయంత్రం 3 గంటలలోగా కళాశాలలో దరఖాస్తులను చేసుకోవాలని అన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



బాన్సువాడ రూరల్ : మండలంలోని తాడ్కోల్ గ్రామంలో స్వచ్ఛంద సేవాసంస్థ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. సంస్థ కౌన్సిలర్లు బాలకృష్ణ, పద్మయ్య, అనుదీప్‌లు బ్యాంకుల సేవలు, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

జననేతకు ఘన నివాళి



పాల్వంపేటలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అభిమానులు



భిక్కనూరులో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తాడ్వాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

జిల్లావ్యాప్తంగా దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



బాన్సువాడలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పోచారం



బీర్కూర్‌లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో..



జుక్కల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..



మద్నూర్‌లో..



దోమకొండలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



నస్రుల్లాబాద్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాచారెడ్డిలో కాంగ్రెస్ నాయకులు..

నీరు నిల్వ ఉండకుండా చూడాలి

బాన్సువాడ : పట్టణంలోని పలు కాలనీలను సోమవారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పట్టణంలో లోతట్టు కాలనీలు, మురికికాలువలను పరిశీలించారు. వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నీరు ఉధతి ఉన్న చోట బారికేట్లు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానికంగా ఉంటూ అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. నదులు, వాగులు, చెరువులు, కల్వర్టుల దగ్గరకు ప్రజలు వెళ్లవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీ వరద వస్తున్నందున మంజీర పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు ఉన్నారు.



బాన్సువాడలో మురికికాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

కస్తూర్బా పాఠశాలల పరిశీలన



ఎల్లారెడ్డి : పట్టణంలోని కస్తూర్బా పాఠశాలను ఆర్డీవో మన్నె ప్రభాకర్ సోమవారం పరిశీలించారు. పాఠశాల ఆవరణలో వర్షం నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు, కౌన్సిలర్లు నీలకంఠం, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

నీలకంఠేశ్వరాలయంలో అన్నపూజ

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : పట్టణంలోని శివాలయాలలో శ్రావణ మాసంలోని చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణంలోని నీలకంఠేశ్వరాలయం, రాజరాజేశ్వరాలయం తదితర ఆలయాల్లో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.కౌన్సిలర్ శ్రీకాంత్ దంపతులు, ఆలయ పూజారి సంగమేశ్వరప్ప తదితరులున్నారు.

సోమలింగాల వద్ద అన్నదానం

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని దుర్కి శివారులో సోమ లింగాల వద్ద శ్రావణ మాసం సందర్భంగా మహా అన్నదానం నిర్వహించారు. చివరి సోమవారం కావడంతో భక్తుల సంఖ్య పోటెత్తింది. ఆలయ కమిటీ చైర్మన్ పోచారం సురేందర్ రెడ్డి ప్రతి ఏడాది అన్నదానం నిర్వహిస్తున్నారు.

దోమకొండ : మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయంలో శ్రావణమాస చివరి రోజు సోమవారం అమ్మవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు, కమిటీ సభ్యులు సిద్దారెడ్డి, మాజీ అధ్యక్షుడు పాలకుర్తి శేఖర్ తదితరులున్నారు.

గంగమ్మతల్లికి మొక్కులు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని పోచారంప్రాజెక్టు వద్దనున్న గంగమ్మతల్లి ఆలయం వద్ద మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్ రెడ్డి సోమవారం 108 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును చెల్లించుకున్నారు. ప్రతిఏడాది ఐదు కొబ్బరికాయలు కొట్టి ప్రాజెక్ట్ నిండాలని మొక్కుకున్నారు. అనంతరం సోమవారం ప్రాజెక్ట్ నిండిన తర్వాత 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సిద్ధయ్య, నాయకులు తదితరులున్నారు.

అల్లమా ప్రభు ఆలయంలో సందడి

నస్రుల్లాబాద్(బాన్సువాడ):మండలంలోని బొమ్మన్ దేవ్ పల్లిలో మూడు కొండలపై దట్టమైన అటవి ప్రాంతంలో వెలిసిన అల్లమా ప్రభు శివాలయాన్ని భక్తులు దర్శించుకున్నారు. ప్రతి అమావాస్యరోజు శివాలయాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

బాన్సువాడ : శ్రావణ మాసం చివరి సోమవారం అమవాస్య కావడంతో శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దుర్కి సోమలింగేశ్వర ఆలయం పట్టణంలోని శివాలయం, ఓట్లంపరమేశ్వర ఆలయం, బీర్కూర్ జోడులింగాల ఆలయంలో పూజలు చేశారు. అన్నదానం చేశారు. సోమలింగేశ్వర ఆలయం వద్ద కాంగ్రెస్ నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

జ్యోతిర్లింగాలకు విశేష పూజలు

కామారెడ్డి అర్బన్ : శ్రావణ చివరి సోమవారం సందర్భంగా పట్టణ పరిధిలోని సరంపల్లి శివారులోని భూకన్‌పల్లి వ్యాధిహరక ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కాశీ నుంచి తీసుకొచ్చిన ద్వాదశ జ్యోతిర్లింగాలకు విశేష అభిషేక పూజలు నిర్వహించారు. వేద పండితులు గంగవరం ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో విశేషపూజలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజనేయులు, సరంపల్లి మాజీ సర్పంచులు గంగాధర్‌రావు, మామిండ్ల చిన్న లక్ష్మి, ఆలయ ప్రతినిధులు నాగయ్య, సంగిశెట్టి రాజు పాల్గొన్నారు. త్వరలోనే ప్రతిష్ఠాపన నిర్వహిస్తామన్నారు.

గణేశ్‌మాల ధరించాలి

కామారెడ్డి అర్బన్ : శ్రీమహా గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాల వద్ద ఉండేవారిలో కనీసం ఐదుగురు 9 రోజుల పాటు గణేశ్ మాల ధరించాలని వేదపండితులు గంగవరం ఆంజనేయశర్మ కోరారు. సోమవారం ప్రకటన చేశారు.

మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెదగ్రామంలో పార్వతీదేవి ఆలయంలో సోమవారం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. పూజారి సిద్దు పూజలు చేశారు.

ఆరోగ్యశ్రీ సిబ్బంది తొలగింపు



కామారెడ్డి టౌన్ :కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చాలా ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ సిబ్బంది 15 మందిని ఆసుపత్రి అధికారులు ఈనెల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఉద్యోగులు సోమవారం ఆసుపత్రి ముందు నిరసన తెలిపారు. సుమారు 10, 15 ఏళ్లకు పైగా కేవలం రూ. 6వేల నుంచి రూ. 10వేల వేతనంతో డీఈవోలుగా, ఆపరేషన్ థియేటర్‌లో, ఆయాలుగా, సాన్కింగ్ కేంద్రాలలో పనులు చేయించుకుని ఇప్పుడు తొలగించడం సరికాదని ఆవేదన చెందారు. ఈ ఘటనపై ఆస్పత్రి సూపరింటెండెంట్ రాం సింగ్ మాట్లాడుతూ ఆస్పత్రి టీవీవీపీ పరిధిలో ఉన్నప్పుడు వీరందరిని తాత్కాలిక పద్ధతిలో తీసుకున్నారని, ఇప్పుడు డీఎంఈ పరిధిలోకి రావడంతో రెగ్యులర్ స్టాఫ్ వచ్చారని తెలిపారు. ఆరోగ్యశ్రీ కేసులు కూడా తగ్గాయని ఇంతమంది అవసరం లేదన్నారు.

అందుకోసమే వారిని తొలగిస్తున్నట్లు ప్రకటించామన్నారు. వారికి న్యాయం చేకూర్చేలా సానిటేషన్ కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఖాళీలుగా ఉన్న చోట్ల వీరిని భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, గౌతమ్ తదితరులున్నారు.

నేడు 'చలో ఉస్మానియా'

భిక్కనూరు : ఎన్నో ఏళ్లుగా రాష్ట్రంలోని అన్ని యునివర్సిటీల్లో కాంట్రాక్టు అధ్యాపకుల ఉద్యోగ భద్రతకు కోసం ఈనెల 3 తేదీ మంగళవారం చలో ఉస్మానియా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నారాయణ గుప్తా తెలిపారు. సోమవారం ఆయన భిక్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో కాంట్రాక్టు అధ్యాపకులను అక్కడి ప్రభుత్వాలు రెగ్యులర్ చేశాయని మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి మరిచిపోయాడన్నారు.

వీడని ముసురు



నాగిరెడ్డిపేట్ తహసీల్దార్ ఆఫీస్‌లో వర్షంతో తడిసిన గదిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది



బేగంపూర్ గ్రామ శివారులో నేలకొరిగిన మొక్కజొన్న పంట

- కొనసాగుతున్న చిరుజల్లులు
- పంట పొలాలను ముంచెత్తుతున్న వరదనీరు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలో రెండురోజులుగా కురుస్తున్న వర్షం సోమవారం కూడా కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు ముసురు వీడలేదు. సోమవారం మండలకేంద్రంలో కొనసాగిన వారాంతపు సంతకు కూడా ఇబ్బందులు తప్పలేదు. నాగిరెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం పూర్తిగా తడిసి ముద్దయింది. రెవెన్యూ సిబ్బంది కార్యాలయంలో తడిసిన గదిలోనే కుర్చోని పనిచేశారు. మండలంలోని పల్లెబోగడ తండా సమీపంలోని చెరువు పూర్తిగా నిండి అలుగు పారుతూ తండా వెళ్లే దారిపై వరదనీరు ప్రవహిస్తుంది. దీనివల్ల తండాకు రాకపోకలు నిలిచిపోయాయి. నాగిరెడ్డిపేట ఎంపీడీవో ప్రభాకరచారి, ఆర్‌ఐ మహ్మద్, జీపీ కార్యదర్శి సుజాత తండా వెళ్లే దారికి ట్రాక్టర్‌ను అడ్డుపెట్టారు.

దోమకొండలో..

దోమకొండ : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం వర్షానికి ఏడు ఇళ్లు కూలిపోయాయి. చింతమాన్‌పల్లి, దోమకొండ, గొట్టిముక్కల గ్రామాల్లో ఇళ్లు కూలిపోగా, తమను ఆదుకోవాలని బాధితులు అధికారులను కోరుతున్నారు.

సదాశివనగర్‌లో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని తిర్మన్‌పల్లిలో కూలిన ఇళ్లను సోమవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ప్రభుత్వం తరపున లబ్ధి చేకూరే లా కృషి చేస్తామని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ (జుక్కల్) : మండలంలోని బేగంపూర్ తదితర ప్రాంతాల్లో మొక్కజొన్న పూర్తిగా నేలకొరిగింది. మొక్కజొన్న పైరు కొంత కోత దశ, మరికొంత గింజ దశలో ఉంది.



బేగంపూర్‌లో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న కార్యదర్శి



దోమకొండలో వర్షానికి కూలిన ఇల్లు

పునరావాస కేంద్రాల్లో బాధితులు



అవాజీపల్లి అంగన్‌వాడీలో ఉన్న బాధితులు

బాన్సువాడ రూరల్ : రెండు, మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలతో మండలంలోని అవాజ్‌పల్లి తండాలో పలు ఇళ్లు శిథిలావస్థకు చేరాయి. దీంతో గ్రామ అంగన్‌వాడీ కార్యకర్త రేణుక బాబ్యానాయక్ ఇంటింటి సర్వే చేసి కూలిపోయే స్థితిలో ఇళ్లు ఉన్న నాలుగు కుటుంబాలను గుర్తించింది. వారికి అంగన్‌వాడీ కేంద్రంలో షెల్టర్ కల్పించారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అంగన్‌వాడీ కార్యకర్త రేణుకను అభినందించారు.



తిర్మన్‌పల్లిలో కూలిన ఇల్లును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా ఎడ్లపొలాల అమావాస్య



జుక్కల్‌లో ఎడ్ల పొలాల అమావాస్య పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే



మిర్జాపూర్‌లో ఎడ్లకు పూజలు చేస్తున్న రైతులు

జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లో సోమవారం ఎడ్లపొలాల అమావాస్య పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే రైతులు తమ పశువులకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సాయంత్రం బెల్లంతో తయారు చేసిన పానకంను ఆహారంగా అందించారు. – సాక్షి నెట్‌వర్క్



జుక్కల్ మండలం బస్వాపూర్‌లో..



బాన్సువాడలో ఎడ్లను అలంకరించిన రైతులు



సదాశివనగర్‌లో..



పెద్దకొడప్‌గల్‌లో హనుమాన్ ఆలయం చుట్టూ ఎడ్లతో ప్రదక్షిణలు చేయిస్తున్న రైతులు

సంక్షిప్తం

వాగుల పరిశీలన



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో సోమవారం ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ, తహసీల్దార్ రహీముద్దీన్ పర్యటించారు. రెండురోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాలలో నీటితో పారుతున్నవాగులు, కూలిన ఇళ్లు, ధ్వంసం అయిన రోడ్లు, పరసరాల ప్రాంతాలలో నిలిచిన నీటిని పరిశీలించారు. గ్రామ కార్యదర్శులు, గ్రామస్తులను కలసి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

శిథిలమైన ఇళ్లల్లో ఉండరాదు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ప్రజలు ఉండరాదని తహసీల్దార్ మహేందర్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని పలు కాలనీలలో శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలించారు. సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి తదితరులున్నారు.



మహిళా సంఘాలను చైతన్యం చేయాలి

కామారెడ్డి అర్బన్ : జిల్లాలోని అన్ని మహిళా సంఘాల అధ్యక్షులు, ఇతర ప్రతినిధులను సమాచార హక్కు, మహిళా చట్టాలు, సీనియర్ సిటిజన్ల హక్కులపై చైతన్యం చేయాలని డీఆర్‌డీవో మర్రి సురేందర్ అన్నారు. సోమవారం స.హ. చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, ప్రతినిధులు కలెక్టరేట్‌లోని డీఆర్‌డీవో సురేందర్‌ను కలిసి వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సహ చట్ట పరిరక్షణ కమిటీ ఎస్.జమున, షాహినా, షేక్ ఇర్ఫాన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌కు సన్మానం



లింగంపేట(ఎల్లారెడ్డి) : లింగంపేట మండల కేంద్రానికి చెందిన జొన్నల రాజు ఇటీవల ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌గా ఎన్నిక కావడంతో ఆయనను పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు ఫతియోద్దీన్, పాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు భిక్కనూరుకు షబ్బీర్‌అలీ రాక

భిక్కనూరు : మండల కేంద్రంతో పాటు రామేశ్వర్‌పల్లి గ్రామాల్లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ మంగళవారం తేదీ మంగళవారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి సోమవారం తెలిపారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను పరిశీలిస్తారన్నారు.